# తాపత్రయం

**శ్రీ పురాణం సూర్యప్రకాశరావు**

మిట్టమధ్యాహ్నం పెండ్లి చూపుల కంటూ బయల్దేరమన్నాడు సుందరం. "మరో వేళకి అంటే పిల్ల తండ్రి ఇంట్లో ఉండటం పడదు. నువ్వు కాదూ కూడదు సాయంత్రం వెళ్దాం అంటే, వారు సెలవు పెట్టిగాని ఉండటానికి వీలుండదు ఆలోచించు" అన్నాడు.

శాస్త్రి గంభీరంగా నవ్వాడు. "నన్ను గురించి నీకు తెలియదూ. ఎదుటివాళ్ళకు ఏవిధంగానూ ఇబ్బంది కలిగించను నేను. సరే పద" అన్నాడు శాస్త్రి

శాస్త్రికి నా అన్నవాళ్ళెవరూ ఆ దరిదాపుల్లో లేరు చిన్నతనంలోనే తల్లీ తండ్రీ చనిపోవటంవల్ల ఏకాకిగా పెరిగినా కష్టపడి చదువుకుని జీవితానికి ఉపయోగించే విజ్ఞానాన్ని ఎంతగానో సేకరించుకున్నానని తృప్తిపడేవాడు

పెళ్ళిచూపులకి శాస్త్రి తరఫున ఎవరూ లేరు; తనూ సుందరం తప్పించి సుందరం అన్నాడు "ఆడవాళ్ళెవరైనా కూడా వుంటే బాగుండేది" అని శాస్త్రి నవ్వి ఊరుకున్నాడు "నాకంత అదృష్టం ఎక్కడిది?" అనుకున్నాడు

* * *

సుందరం, శాస్త్రి గుమ్మంలో అడుగు పెట్టగానే కొండంత మర్యాద చేశాడు పంతులుగారు. సుందరం శాస్త్రిని గురించి నాలుగు ముక్కలు చెప్పి ఊరుకున్నాడు శాస్త్రి సగౌరవంగా నమస్కారం చేశాడు పంతులుగారు ప్రతినమస్కారం చేసి హాలులోకి రమ్మంటూ ముందు నడిచారు

హాలంతా తనకోసమని ప్రత్యేకంగా సర్దిఉన్నట్టు శాస్త్రికి అనిపించింది

రెండు కుర్చీల్లోనూ సుందరం శాస్త్రి ఆసీనులయ్యారు. పంతులుగారు అక్కడే సోఫాలో చతికిలబడ్డారు ముందుగా ఫలహారాలూ, అవీ వచ్చాయి తర్వాత ఆవెంటనే షర్బతులూ, డ్రింకులూ శాస్త్రికి కంపరం బయల్దేరింది అతని సంస్కార హృదయం ఒక్కమారు వెన్నుతట్టినట్టయింది

"క్షమించండి. ఈ ఆడంబరాలకి అతీతంగా వ్యవహరించాలని నా అభిమతం. వచ్చిన పనేదో పూర్తిచేసుకుంటే అది ముఖ్యం చూశారూ! ఈ రోజుల్లో ఇవి పరిపాటి అయిపోయాయి" నిస్పృహతో నిట్టూర్చి "మీరు మర్యాదకోసం దానికేముంది అనొచ్చు. అదిమాత్రం ఎందుకు? పరస్పరం అనురాగం, మామీద మీకు, మీమీద మాకు ఉండాలిగాని, వీటితో అవి ఋజువవుతాయి అనుకోవటం పొరపాటు నాకు చాలా సంబంధాలొచ్చాయి నాకు నచ్చక కొన్నీ, వాళ్ళకి ఇష్టంలేక కొన్నీ తిరిగిపోయాయి అనుకోండి అయితే ముందే నిష్కర్షగా చెప్పేవాణ్ని; కేవలం పెళ్ళిచూపుల కంటూ డబ్బు వృథా చెయ్యొద్దని"

పక్కనున్న సుందరం ఆశ్చర్యపోయాడు. పంతులుగారు నిశ్చేష్టులయి తర్వాత పెద్దగా నవ్వేశారు "అలాగే లెండి మీరన్నది నిజం కాదనను మా బాగు కోరేగా మీరు చెప్పేది" అన్నారు సర్దుకుంటూ.

తర్వాత పంతులుగారు ఎంత బలవంతం చేసినా ముందు ఆ ఫలహారాలు అక్కడ్నించి కదుపుతే గాని మాట్లాడనని శాస్త్రి కుర్చీలోంచి కదలకుండా బిగుసుకుపోయి కూర్చున్నాడు గుమ్మంవార నిల్చున్న పెళ్ళికూతురు తల్లి నోరు నొక్కుకుంది.

"పోనీ కాఫీ అన్నా పుచ్చుకోండి" అన్నారు పంతులుగారు

"క్షమించండి" అన్నాడు శాస్త్రి సుందరానికీమాటు అరికాలిమంట నెత్తికెక్కింది. లోలోపల విసుక్కున్నాడు. శాస్త్రి "త్వరగా కానివ్వండి" అన్నాడు


కొద్ది క్షణాలకి పెళ్ళికూతురు రావటం, తనముందు కొంత దూరంలో కూర్చోవటం జరిగింది పంతులుగారి ముఖంలో ఆతృత ప్రతిఫలిస్తోంది శాస్త్రి చూసీ చూడనట్లుగా ఆ పిల్ల ముఖంలోకి చూస్తున్నాడు. పిల్ల తరఫు ఆడంగులు గుమ్మం వారనే నిల్చున్నారు.

"ఓ పాట పాడమ్మా వింటారు" అన్నారు పంతులుగారు ఆ అమ్మాయి గొంతు సర్దుకుంటోంది

శాస్త్రి చప్పున "అక్ఖర్లేదు పాడకండి నే నిందాక చెప్పాను చూశారూ. మనిషి అభిమానం చంపుకుని చేసేపన్లండీ ఇవి. ఇప్పుడా అమ్మాయి బాగా పాడొచ్చు; పాడలేకపోవచ్చు నాకు సంగీతం అంటే ఇష్టం లేదనుకునేరు! చెవికోసుకుంటాను. కాని సందర్భం వేరు. పరీక్షగా ఎదురుగ్గా కూర్చుని అలా అనటం ఆ అమ్మాయిని అజ్ఞాపించి నట్లుంటుంది ఆ అమ్మాయిమాటెల్లా ఉన్నా, నామటుకు నాకు పుట్టెడు అభిమానం వేస్తుంది ఈ దురాచారం నశించాలనే మనందరం కోరాలి" కాస్త ఆగి నిట్టూర్చాడు.

పంతులుగారు "అమ్మాయీ! ఇంగ్లీషులో ఓ వాక్యం రాయి దస్తూరీ ఎలాగుందో చూస్తారు"

శాస్త్రి కీమాటు చిరాకు వేసిన మాట నిజం కొద్ది కఠినంగానే "మీ రింకా నన్నర్థం చేసుకోనందుకు చాలా విచారిస్తున్నాను ఆమె పాటా పాడక్కర్లేదు. ఇంగ్లీషు వచ్చో రాదో అని సందేహం కూడా నాకు లేదు ఇకముందు లేచి అలా ఓసారి నడు, ఓ నాలుగు గుంజీలు తియ్యి. ఏం అక్ఖర్లేదు నాకు ఆ అమ్మాయి చదవటం వల్ల కలిగే లాభం ఏమీ లేదు దేవుడిదయవల్ల నేనే ఏదో సంపాదించుకుంటున్నాను ఇద్దరికి చాలకపోదు. మీరు ఆశ్చర్యపోతారు ఎవరికి వాళ్ళం సంస్కారం సంస్కారం అంటూ నెత్తి మొత్తుకునేం లాభం చెప్పండి తమ విషయం వచ్చేసరికి లోకంతో పాటే అనుకుని తప్పుకుంటాం తరుచు మీరు ఉపన్యాసాల్లోనూ, కథల్లోనూ కూడా వింటూనే ఉంటారనుకుంటా ఈ పెళ్లిచూపుల తతంగాన్ని వేలంపాట అని కొందరూ, అవమానం అని కొందరూ, సంతలో అమ్మకం అని కొందరూ స్త్రీలపట్ల సానుభూతితో ఈనాటి యువకులధోరణిని నిరసిస్తూ ఎన్ని కథలు చదువుతున్నాం! ఎంతమంది చెప్తుంటే వింటున్నాం మీకు తెలిసే ఉంటుంది; వీరేశలింగంగార్ని గురించి గొప్ప సంస్కారి. అటువంటివాణ్ని పట్టుకుని చితకతన్నటానికి ప్రయత్నించారు కొంతమంది పెద్ద మనుషులు అత్యాచారాలు, అన్యాయాలు, మూఢనమ్మకాలూ పెచ్చుపెరిగి పోతున్నాయండీ ఎవరో అన్నారు లెండి 'మూఢనమ్మకాలున్న మనిషితో వాదించటం అంటే తమ నీడతో తామే కుస్తీ పట్టిన



సుందరం కలుగజేసుకుని "ఆరుగురని చెప్పలా. ఈ అమ్మాయి రెండో పిల్ల." అన్నాడు.
శాస్త్రి నిట్టూరుస్తూ "మీరు మహాపాపం చేసుకున్నారండీ!" అన్నాడు

ల్లవుతుందని' ఎందువల్లనంటే చివరికి ఓడి పోయేది మనమేగా మనకే అలుపొస్తుంది అల్లా ఉంటుంది"

ఈ ధోరణిని ఆకట్టటానికే అన్నట్టు సుందరం "పంతులుగారూ పిల్లని చూశాంగా తరవాత విషయాలు మాట్లాడటానికి ఎప్పుడు వీలుంటుందో కాస్త సెలవిస్తే మేం సిద్ధంగా ఉన్నాం మా శాస్త్రి తరపున నేను తప్పితే ఎవరున్నారో మీకు తెలియంది కాదు"

పంతులుగారు వెంటనే "ఎప్పుడో ఎందుకు ఇప్పుడే మాట్లాడుకుందాం" అన్నారు

ఈ పదినిముషాలూ ఆడంగులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు దవడలూ, మాతులూ నొక్కుకుంటూనే ఏదో వింత వస్తువుని చూసినట్టు చూస్తున్నారు శాస్త్రిని.

*           *           *

"నాగురించి ప్రత్యేకంగా నే చెప్పక్కర్లేదు సుందరానికి తెలుసు చిన్నతనంనుంచీ మా కుటుంబంతో పరిచయం ఉంది నేనూ ఏమంత ఉన్నవాణ్ణి కాను" అగ్రోక్తిలో ఆగి "మీ కెంతమంది ఆడపిల్లలండీ?" అని అడిగాడు శాస్త్రి సుందరం కలగ చేసుకుని "ఆరుగురని చెప్పలా. ఈ అమ్మాయి రెండోపిల్ల" అన్నాడు

శాస్త్రి నిట్టూరుస్తూ "మీరు మహాపాపం చేసుకున్నారండీ?" అన్నాడు

పంతులుగారిముఖం వెలవెలపోయింది

సుందరానికి ఒళ్లంతా తేళ్లూ, జెఱ్ఱులూ పాకుతున్నట్టుంది "అంటే వాడి ఉద్దేశం మీకు తెలిసేఉంటుంది ఈ రోజుల్లో ఇంతమంది ఆడపిల్లల్ని పెంచి పెద్దచేసి పెళ్ళిళ్ళు చెయ్యటం అంటే ఎంత కష్టమయిన విషయమో ఆలోచించండి అదీ వాడిప్పుడు చెప్పేది" అంటూ సర్దేడు సుందరం శాస్త్రి ఇంత ముఖం చేసుకుని అంతేనంటూ ఆ అభిప్రాయాన్ని బలపర్చాడు.

పంతులుగారు మెల్లగా నసిగారు "కట్నం?" అని శాస్త్రి ఈ విషయంలో సుందరాన్ని నోరు మెదపనివ్వలేదు

"కట్నం దమ్మిడీ పుచ్చుకోను. నేను పూర్తిగా మనిషిని" అంటూ శాస్త్రి రొమ్ము విరుచుకున్నాడు

పంతులుగారు ఆశ్చర్యంతో "అంటే?" అన్నారు

"అంటే ఏముంది ఇంతకు ముందే కదండీ మీరన్నది మీరూ ఏమంత ఉన్నవారు కాదు గంపెడు సంసారం. పెళ్ళి కావల్సిన ఆడపిల్లలు ఎదుగుతున్నారు. మీ పరిస్థితులన్నీ ఓ పక్కనించి చెప్తూనే కట్నం విషయం ఎత్తుతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది మీరు నన్నంత మూర్ఖుడని భావిస్తున్నారా చెప్పండి?" అన్నాడు

పంతులుగారు పూర్తిగా అయోమయావస్థలో పడిపోయారు.

సుందరం కుర్చీలోంచి లేచి "సరే వస్తాం మా అభిప్రాయం తెల్సిపోయిందిగా. సాయంత్రం నేను వస్తాను" అంటూ నమస్కారం చేశాడు శాస్త్రికూడా నమస్కారం చేసి కుర్చీలోంచి లేచాడు.